నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
శనివారం | 21 అక్టోబర్ 2023 పేజీలు 8

## అలంపూర్ శ్రీజోగులాంబకు
## జిల్లా కలెక్టర్ సృజన
# పట్టువస్త్రాలు సమర్పణ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** అలంపూర్ శ్రీజోగులాంబ అమ్మవారికి జిల్లా కలెక్టర్ జి.సృజన పట్టువస్త్రాలు సమర్పించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలనక్షత్రంలో అలంపూర్ శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున కర్నూలు జిల్లా కలెక్టర్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదాయిన్న కొనసాగిస్తూ కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బలరామయ్య, సుగుణ, అత్త,మామలు శంకర్‌రెడ్డి, సుహాసిని, భర్త రవితేజ, కుమారుడు విహాన్, ఇతర బంధు మిత్రులతో కలెక్టర్ పూజలు చేశారు. తొలుల శ్రీ జోగులాంబ మిగతా 2లో


అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న కలెక్టర్ జి.సృజన

- బెయిలు ఆలస్యమయ్యే కొద్దీ నిరుత్సాహం
- వైసీపీ పాచిక పారుతుందన్న అనుమానం

## తెలుగుతమ్ముళ్లలో
# కమ్ముకుంటున్న నైరాశ్యం

**కర్నూలు, సూర్యప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బెయిలు రావడంలో జరుగుతున్న జాప్యం ఆ పార్టీపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తాజాగా సుప్రీం కోర్టులో చంద్రబాబు కేసు నవంబరు 8కి వాయిదా పడటంతో కార్యకర్తల్లో మరింత ఆందోళన రేకెత్తుతోంది. ఇక బెయిలు వస్తుందా రాదా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. చంద్రబాబు నాయుడును కేసులో ఇరికించడంతో వైసీపీ ప్రభుత్వానికి కేంద్రం పూర్తి సహకారం అందించిందన్న అనుమానాలు టిడిపి కార్యకర్తల్లో బలపడుతున్నాయి. బీజేపీకి చెందిన కేంద్ర పెద్దలతో కలిసి వైసీపీ వేసిన పాచిక పారుతుందన్న భయం వారిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో పార్టీ పరిస్థితి ఏంటన్నది వారిలో మెదులుతున్న ప్రశ్న. ఇప్పటికి దాదాపు 40రోజులకు పైగా చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం జైలులో ఉన్నారు. ఆయనను కుటుంబ సభ్యులు, పార్టీ మిగతా 2లో

- హంసపై విహరించిన శ్రీశైలా మల్లికార్జునుడు
- కన్నుల పండువగా గ్రామోత్సవం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- నేడు కాలరాత్రి అలంకారంలో అమ్మవారు, గజ వాహనంపై మల్లన్న విహారం

2లో



# కాత్యాయనీ.. శుభప్రదాయినీ!

- నాగలదిన్నెలో ఉద్రిక్తత
- ఇరువర్గాల మధ్య ఘర్షణ... రాళ్లదాడి
- పలువురికి గాయాలు.. 40 మందిపై కేసు నమోదు

## వాల్మీకుల విగ్రహ ఏర్పాటు కోసం
# 'రగడ'

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్** వాల్మీకి విగ్రహం ఏర్పాటుకై స్థలం కోసం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకొని పలువురికి గాయాలు అయిన సంఘటన నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ తిమ్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని పెద్దమ్మ దేవాలయంకు స్థలంలో వాల్మీకులు కోరుతూ వచ్చారు. ఇప్పటికే గుడి ఆవరణలో మిగతా 2లో


కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయం


నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

# రాష్ట్రంలో జగన్ అరాచక పాలన

- చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా అరగుండు గీయించుకొని నిరసన తెలిపిన టీడీపీ శ్రేణులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలో జగన్ అరాచక పాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్, నగర పార్టీ అధ్యక్షుడు నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం అరగుండు గీయించుకొని నిరసన తెలిపారు. ఈ రాష్ట్రంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్ సాగిస్తున్న అరాచక పాలనను చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి తీసుకెళ్లారని, దీన్ని మిగతా 2లో


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

# కిడ్నాప్ కేసులో నిందితులు అరెస్ట్

- రూ.2.66 కోట్లు స్వాధీనం
- నిందితులకు శిక్ష పడేలా చేస్తాం
- నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో సంచలనం సృష్టించిన కిడ్నాప్ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన నంద్యాల జిల్లా పోలీసులు వారి వద్ద నుంచి రూ.2.66 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మిగతా 2లో

సూర్య

శనివారం | 21 అక్టోబర్ 2023

# తెలుగు తమ్ముళ్లలో కమ్ముకుంటున్న నైరాశ్యం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్య నాయకులు మినహా ఎవరూ కలవడానికి వీలులేని కార్యకర్తల్లో అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రబాబు ఇక జీవితాంతం జైలులో ఉండాల్సిందేనన్న వైసీపీ నాయకుల ప్రకటనల నేపథ్యంలో కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉంది. అయితే న్యాయ స్థానాల్లో గతంలో బెయిలు ఇచ్చిన పరిస్థితలను పరిశీలిస్తే ఎన్నికల నోటిఫికేషన్ వెలవడిన తరువాత చంద్రబాబుకు న్యాయ స్థానాల్లో బెయిల్ లభిస్తుందని న్యాయ నిపుణులు వెల్లడిస్తున్నారు. తాత్కాలికంగా బెయిలు ఇచ్చినా ఆ తరువాత అది కొనసాగించే అవకాశం లేకపోలేదని స్పష్టం చేస్తున్నారు. అయితే చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లిన తరువాత జిల్లా స్థాయి నాయకుల రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. వీటిలో ఇంత కాలం ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలు బెయిలు రాదేమోనన్న అనుమానంతో దూరమయ్యే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా చంద్రబాబు కేసు సుప్రీం కోర్టు నవంబరు 8కి వాయిదా వేయడంతో వారిలో మరింత నైరాస్యం కమ్ముకుంటోంది. చంద్రబాబుపై ఇప్పటి వరకు నైపుణ్యాభివృద్ధి కేసుతో పాటు ఫైబర్ నెట్, ఇన్నర్ రింగు రోడ్డు కేసులు సీఐడీ నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఇందులో పిటి వారెంటు కోసం ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఆ కోర్టు ఆమోదించి చంద్రబాబును కోర్టులో వ్యక్తిగతంగా హాజరు పర్చాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే హైకోర్టు, సుప్రీం కోర్టులో కేసులు ఉండటంతో అక్కడ లభించిన ఊరట మేరకు ఎసిబి కోర్టులో పిటి వారెంటు అంశంపై కోర్టు తుది నిర్ణయం తీసుకోలేదు. అయితే చంద్రబాబు కేసుల్లో బెయిలు రావడంలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో పార్టీ ముఖ్య నాయకులు సమావేశమై ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కోడలు నారా బ్రహ్మిణిలను జనంలోకి పంపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ప్రధానంగా నారా భువనేశ్వరిని మొదట బహిరంగ సభల్లో పాల్గొనేలా కార్యక్రమం రూపొందించి భవిష్యత్తులో నారా బ్రహ్మిణిని కూడా ఆయా సభల్లో ప్రసంగించేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు పార్టీ నాయకులు వెల్లడిస్తున్నారు. మరో వైపు హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ మరో వైపు బహిరంగ సభల్లో పాల్గొంటూ ఒక వైపు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ మరో వైపు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపే కార్యక్రమం చేపట్టనున్నట్లు రాష్ట్ర పార్టీ కార్యాలయం నిర్ణయించినట్లు పార్టీ నాయకులు వెల్లడిస్తున్నారు. ఇప్పటి వరకు చంద్రబాబు అరెస్ట్ పార్టీకి అనుకూలంగా ఉందని దీన్ని మరింత ఎక్కువగా పార్టీకి మేలు చేకూరాలా వ్యూహరచన చేస్తున్నారని కార్యకర్తలకు వర్తమానం పంపుతున్నారు. భవిష్యత్తులో ఏం జరుగుతుందోనన్న ఆసక్తి ప్రజల్లో కూడా నెలకొని ఉంది.

### అలంపూర్ శ్రీ జోగుళాంబకు జిల్లా కలెక్టర్ సృజన

# పట్టువస్త్రాలు సమర్పణ



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

బాల బ్రహ్మేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ చిన్నిక్రిష్ణ, దేవస్థానం కార్య నిర్వహణాధికారి పురేందర్ కుమార్, కర్నూలు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు, కలెక్టర్ దంపతులు, కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజలు, అభిషేకం చేశారు. అనంతరం జోగుళాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవంలో కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు.

# వాల్మీకి విగ్రహ ఏర్పాటు స్థలం కోసం 'రగడ'

(మొదటిపేజీ తరువాయి)

ఏళ్ల తరబడిగా వ్యాపారాలు కొనసాగిస్తున్న దుకాణాలను తొలగించే ప్రయత్నంలో గ్రామంలోని వడ్డెరులకు, వాల్మీకులకు గొడవలు మొదలయ్యాయి.. శుక్రవారం ఉదయం ఇరువర్గాల మధ్య మాటలు పెరిగి చేతులు వరకు వెళ్లి పరిస్థితులు రాళ్లతో దాడి, కట్టలతో ఘర్షణల వరకు దారి తీసింది. ఈ రగడలో ఇరువర్గాల వారికి స్వల్ప గాయాలు అవ్వగా వడ్డె మహేశ్వరికి బలమైన గాయాలు తగిలాయి. సమాచారం రావడంతో ఎస్ఐ తిమ్మయ్య, ఎమ్మిగనూరు ఎస్సైలు , పోలీసు సిబ్బంది రంగంలోకి దిగారు. పరిస్థితిని అదుపు చేసే క్రమంలో పోలీస్‌కు గాయాలయ్యాయి. దీంతో నాగలదిన్నె గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. ఇరువర్గాల్లో 40 మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తిమ్మయ్య విలేకరులకు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఆ గ్రామంలో 7వేలకు పైగా జనాభా.. 4, 300 పైచిలుకు ఓటు బ్యాంకు ఉన్న మండల కేంద్రం తర్వాత పెద్ద గ్రామం .. రెండు సచివాలయాలు, మేజర్ గ్రామ పంచాయితీ అయినప్పటికి అక్కడ ఎలాంటి నిర్మాణాలు, విగ్రహాల ఏర్పాటు తదితర వాటికి గ్రామ పంచాయితీని అనుమతులు కోరరు.. ఎవరు బలం ఉంటే వారు ఆక్రమణలు చేయడం పరిపాటిగా మారిందనే చెప్పవచ్చు. పాలకులు, అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడంతోనే ఇలాంటి గొడవలకు మరింతగా ఆజ్యం పోస్తు వస్తున్నాయి. ఫిర్యాదులు ఇచ్చినా అవి బుట్టదాఖలు కావడం, ఆక్రమణలపై చర్యలు తీసుకోక పోవడంతో పాటు అనుమతులు కోరని వాటి వల్లనే సమస్యలు సామరస్యంగా వెల్లకుండా ఇలాంటి దాడులకు దారులు పడుతున్నాయి అనే చెప్పవచ్చు. అక్కడ ఇంటి నిర్మాణాలు చేపట్టాలన్న. ఇళ్ల ముందు ఎంత వరకు ఆక్రమించుకోవాలన్న ఎవరి ఇష్టం వారిదే కాబట్టి అధికారులు, గ్రామ పంచాయితీ పాలక పక్షం చేతులు ముడుచుకొని కూర్చోవడం పనిగా పెట్టుకుంది.

# రాష్ట్రంలో జగన్ అరాచక పాలన

(మొదటిపేజీ తరువాయి)

జీర్ణించుకోలేని వైసీపీ ప్రభుత్వం ఆయనపై కుట్ర పన్ని అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయించిందన్నారు. ఇలాంటి బెదిరింపులకు రాజకీయాలకు టీడీపీ ఎప్పుడు భయపడదన్నారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అప్పుడు వైసీపీకి పతనం తప్పదన్నారు. జగన్ పిచ్చి తుగ్లక్ పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, హనుమంతరావుచౌదరి, గున్నామార్క్, సత్రం రామక్రిష్ణుడు, పాల్‌రాజ్, నరసింహులు, రామాంజనేయులు, అఖిల్, సాయినందన్, మనూర్‌అలీఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** కౌలు రైతులకు పంట రుణాలను ఇవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 80శాతం మంది కౌలు రైతులు పంటలు సాగు చేస్తున్నారని, 2019లో భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు రుణాలు ఇస్తామని చెప్పిన బ్యాంకర్లు, కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో అలసత్వం వహించడం సరైంది కాదన్నారు. యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు ఏలాంటి పూచికతు లేకుండా రూ.లక్షా 60వేల వరకు రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆంధ్రప్రగతీ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్, కౌలు రైతులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసులో నిందితులు అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది జూన్ 5వ తేదీన బేతంచర్ల పోలీసు స్టేషన్ పరిధిలోని సీతారామాపురం మెట్ట సమీపంలో పారిశ్రామికవేత్త వినాయకరెడ్డి, అతని కుమారుడు భరత్‌కుమార్‌రెడ్డితోపాటు డ్రైవర్ సాయినాథ్‌రెడ్డిని డబ్బుల కోసం కిడ్నాప్ చేశారు. అనంతపురం జిల్లా పెద్ద వడుగురు మండలానికి చెందిన గోగుల నరేష్ గతంలో వినాయకరెడ్డి వద్ద జేసీబి ఆపరేటర్‌గా కొంతకాలం పని చేశాడు. వినాయకరెడ్డి వద్ద భారీగా నగదు ఉండటం, పెద్ద పెద్ద వ్యాపారాలతోపాటు రియల్ ఎస్టేట్ చేస్తుండటంతో ఎలాగైనా అతన్ని కిడ్నాప్ చేసి నగదు రాబట్టుకోవాలని పథకం పన్నాడు. మిగిలిన నిందితులైన చెన్నా భాస్కర్, పుట్టపర్తి రఘులతోపాటు మరి కొంతమందితో జూన్ 5న వాహనాలను అడ్డగించి వినాయకరెడ్డితోపాటు అతని కుమారుడైన భరత్‌కుమార్‌రెడ్డిని, అడ్డు వచ్చిన డ్రైవర్ సాయినాథ్‌రెడ్డిని కిడ్నాప్ చేసి వారి కుటుంబ సభ్యుల నుంచి రూ. 4 కోట్లను తీసుకున్నారు. నగదును తీసుకున్న తర్వాత వినాయకరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డిని విడిచి పెట్టకుండా కర్నాటక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ కాలయాపన చేశారు. ఈ మేరకు వినాయకరెడ్డి తండ్రి నాగిరెడ్డి బేతంచెర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో బేతంచెర్ల సీఐ ప్రియతమ్‌రెడ్డి, ఎస్సైలు శివశంకర్ నాయక్, రాకేష్, నరేష్, జగదీశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి,



రివార్డులు అందజేస్తున్న దృశ్యం

హరినాథ్‌రెడ్డి మరి కొంత మంది సిబ్బందితో నాలుగు బృందాలుగా కిడ్నాపర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జూన్ 30న 11 మంది నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.40 లక్షల నగదు, 4 కార్లు, మూడు సెల్ ఫోన్లు, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితులైన గోగుల నరేష్, చెన్నా భాస్కర్, పుట్టపర్తి రఘులను అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని టోల్ గేట్ వద్ద అరెస్ట్ చేసి వారి నుంచి రూ.2.66 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పై తెలిపారు. మిగిలిన మొత్తాన్ని నిందితులు వివిధ రూపాల్లో ఖర్చు చేశారని, వాటిని కూడా స్వాధీన పరచుకుంటామని ఎస్పీ తెలిపారు. కేసులో ప్రతిభ కనబరచిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందించారు. నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# కాత్యాయనీ.. శుభప్రదాయినీ!




**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** శ్రీశైలంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం అమ్మవారిని కాత్యాయని స్వరూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈదేవి చతుర్భుజాలను కలిగి ఉండి కుడివైపు అభయహస్తం ఎడమవైపు పద్మాన్ని ఖడ్గాన్ని ధరించి సకల శుభప్రదాయనీగా భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీస్వామి అమ్మవార్లను హంసవాహనంపై గ్రామోత్సవాన్ని రమణీయంగా నిర్వహించారు. రాత్రి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ,సుహాసిని పూజలు జరిగాయి. ఉత్సవాల్లో సందర్భంగా రోజువారి క్రతువుల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలతో పాటు కుమారి పూజలు కూడా శాస్త్రోక్తంగా నిర్వహించారు.వివిధ రకాల పూలతోపాటు విద్యుద్దీపాలతో ఉభయ దేవాలయాలు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శనివారం కాలరాత్రి అలంకారంలో అమ్మవారిని అలంకరిస్తారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు గజవాహన సేవ నిర్వహిస్తారు. కాలరాత్రిగా దర్శనమిచ్చే అమ్మవారిని ఆరాధించడం తో గ్రహ బాధల నుంచి ఉపశమనం లభిస్తుందని భక్తుల విశ్వాసం.




**వైభవంగా పుష్పపల్లకి సేవ**

దసరా మహోత్సవాలలో భాగంగా



రాత్రి శ్రీస్వామి అమ్మవార్లకు పుష్ప పల్లకీసేవను వైభవంగా జరిపించారు. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు జరిపించారు.తదుపరి వివిధ పుష్పాలతో అలంకరించబడిన పుష్పపల్లకి మేళతాళాలతో శ్రీస్వామిఅమ్మవార్లను తొడ్కొని వచ్చి పుష్పపల్లకిలో ఊరేగింపు చేయడం జరుగుతుంది.కాగా ఈ విశేష సేవలో ఎర్రబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, పసుపు చేమంతి, కనకాంబరాలు, డచ్ రోస్, అశోక పత్రాల మాలమాల, కాగడాలు, గ్లాడియేలస్, అస్పెర్ గ్రాస్, జబ్రా, కార్నేషన్, ఆర్కిడ్స్, నందివర్ధనం, గరుడవర్ధనం మొదలైన పలు రకాల పుష్పాలను వినియోగించడం జరిగింది. పురాణాలలో శ్రీశైల మల్లికార్జున స్వామివారు పుష్పప్రియుడని చెప్పబడింది. ఈ కారణంగానే ఆయా కైంకర్యాలన్నీ శ్రీ స్వామివారికి పరిపూర్ణంగా అర్పింపజేయాలనే భావనతో దసరా మహోత్సవాలలోనూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోనూ, సంక్రాంతి మహోత్సవాలలోనూ ఈ పుష్పపల్లకి సేవ నిర్వహించడం జరుగుతోంది.

# సహకార సొసైటీ చైర్మెన్ నాగతులసిరెడ్డికి మాతృ వియోగం

మిద్దూరు, మేజర్‌న్యూస్ : మిద్దూరు మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో పీరుసాహెబ్‌పేట సహకార సొసైటి చైర్మెన్ నాగతులసిరెడ్డి తల్లి భారతమ్మ గుండెపోటుతో మృతి చెందారు. తండ్రి చిన్నపుల్లారెడ్డి అనారోగ్యంతో మూడేళ్ల క్రితం మృతి చెందారు. భారతమ్మకు శుక్రవారం గుండె పోటు రాగా కర్నూలు ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. చిన్నపుల్లారెడ్డి 12 సంవత్సరాల పాటు సర్పంచుగా పని చేశారు. ఆయన కోడలు కమిదెల ఉషారాణి నాగలూటి గ్రామ సర్పంచుగా కొనసాగుతున్నారు. చిన్నపుల్లారెడ్డి, భారతమ్మ రెండవ కుమారుడు అయిన నాగతులసిరెడ్డి పీరుసాహెబ్‌పేట సహకార సొసైటి చైర్మెన్‌గా కొనసాగుతున్నారు. శనివారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. భారతమ్మ మరణం పట్ల పలువురు సంతాపం తెలిపారు. తల్లి మరణంతో శోఖతప్తులైన నాగతులసిరెడ్డి కుటుంబ సభ్యు లకు శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సంతాపం తెలిపారు.


భారతమ్మ (ఫైల్ ఫోటో)

**పలువురి సంతాపం :** భారతమ్మ మరణం పట్ల నందికొట్కూరు మున్సిపల్ చైర్మెన్ దాసి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మొల్లా రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ పసుల శ్రీనివాస్ నాయుడు, తిమ్మాపురం సర్పంచు స్వామిరెడ్డి, వైసీపీ నాయకులు ఉస్మాన్‌బేగ్, కౌన్సిలర్ లాలుప్రసాద్, దాసి కృష్ణారెడ్డి, తదితరులు సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.


భారతమ్మ మృతదేహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

# సీఎం జగన్ రాకతో ప్రజాధనం దుర్వినియోగం..!

సాగునీటి ప్రాజెక్టుల ఊసే లేదు



ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ : జగనన్న చేదోడు నాలుగో విడత కార్యక్రమాన్ని ప్రారంభించడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరుకు రావడంతో ప్రజాధనం దుర్వినియోగం అయింది తప్ప ఒరిగింది ఏమీ లేదని టీడీపీ నాయకులు మండిపడ్డారు. టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభలో సీఎం జగన్ పెండింగ్ ప్రాజెక్టులైన వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం, ఎల్. ఎల్.సి. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనుల గురించి ప్రస్తావించకపోవడం కర్నూలు జిల్లా పై ఆయనకు ఉన్న ప్రేమ స్పష్టంగా అర్థమైందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి హంద్రీ నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలన్న వినతి మినహాయిస్తే ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగింది శూన్యమన్నారు. తనయుడు టికెట్ కోసం ఉన్న ఆరాటం అభివృద్ధిపైలేకపోవడం శోచనీయమన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాజుల దిన్నె ప్రాజెక్టు నుండి ఏ.ఐ.ఐ.బి. పథకము ద్వారా రూ.148 కోట్లు నిధులను టిడిపి హాయంలో మంజూరు చేయించడం జరిగిందని, చేనేతల ఉపాధికై బనవాసి గ్రామంలో టెక్స్ టైల్స్ పార్కు కోసం 91.31 ఎకరములను భూమి కేటాయించి నిధులు కేటాయిస్తే దీనిని ఇతర జిల్లాలకు వైసిపి ప్రభుత్వం తరలించిందని వీటి అమలుకు విన్నవించకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. నాగలదిన్నె బ్రిడ్జిని సీఎం జగన్ పూర్తి చేశారని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి చెప్పడంలో వాస్తవం ఏమాత్రం లేదన్నారు. బ్రిడ్జి పునర్నిర్మాణం కోసం కాంగ్రెస్ సహాయంలో అప్పటి కేంద్ర రైల్వే శాఖ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చొరవతో రూ.42 కోట్లు విడుదల చేయించిన విషయం గుర్తు చేశారు. ఎమ్మిగనూరులో 100 పడకల ఆసుపత్రి టిడిపి హాయంలోనే మంజూరు అయిందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి అభివృద్ధి వరాలు కురిపించకుండా ఊకదంపుడు ప్రసంగం చేయడంతో ఒరిగింది జరిగింది ఏమీ లేదని దుయ్యపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, ఉప్పర ఆంజనేయులు, కందనాతి శ్రీనివాసులు, శ్రీనివాసులు, గోకారమ్మ, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడమకంటి పెద్దిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లెమేజర్,న్యూస్ః బనగానపల్లె మండల పరిధిలోని కాపులపల్లె గ్రామానికి చెందిన యడమకంటి పెద్దిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆయనను కలిసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు పలువురు టీడీపీ నాయకులు హాజరయ్యారు.


యడమకంటిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

# కర్ణాటక మద్యం స్వాధీనం - వ్యక్తి అరెస్టు


మద్యం బాక్సులు స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ : కర్ణాటక మద్యాన్ని మోటారు సైకిల్‌పై హుసేన్ అనే వ్యక్తి తరలిస్తుండగా మద్యాన్ని స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు రూరల్ సిఐ నీరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జి.హోసళ్ళి, తోవి గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో రూరల్ సిఐతోపాటు ఎస్.ఐలు పీరయ్య, పోలీస్ సిబ్బంది లక్ష్మీ నారాయణ, వెంకటేష్ నాయక్‌లు దాడులు నిర్వహించి 1152 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు రూరల్ సిఐ సూచించారు.

# రాహుల్ గాంధీతోనే కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

ఎమ్మిగనూరులో భారత్ జూడో యాత్ర ఏడాది పూర్తి


మాట్లాడుతున్న వీరేష్ యాదవ్

ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ : 15 రాష్ట్రాల్లో 75 జిల్లాలో 4080 కిలోమీటర్లు పూర్తిచేసుకుని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ భరత్ జోడో పాదయాత్ర పూర్తిగా విజయవంతం అయ్యిందని ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు విరేష్ యాదవ్ పేర్కొన్నారు. భరత్ జోడయాత్ర శుక్రవారం నాటికి ఎమ్మిగనూరుకు చేరి ఎడారిది పూర్తిగా అవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ తోనే దేశంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వచ్చిందని,ఐదు రాష్ట్రల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. భారత్ జోడో యాత్రలో పలు రాష్ట్రాలలోని విద్యార్థుల, యువత, ప్రజాసమస్యలు, పూర్తిగా తెలుసుకున్నారని తెలిపారు. జోడో యాత్రకు అపురూప స్పందన లభించిందన్నారు. ఆదివారం మంత్రాలయంలో భారత్ జూడో యాత్ర సంబరాలలో భాగంగా బైక్ ర్యాలీ మంత్రాలయం నుంచి మాదవరం వరకు ఉంటుందని, దీనికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

ప్యాపిలి, మేజర్‌న్యూస్ః ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని టిడిపి బీసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వరరావుయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పర్యటన ఎమ్మిగనూరులో అట్టర్‌ప్లాప్ అయిందని, ఐ హేట్ జగన్, జగన్ గోబ్యాక్ అంటూ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసనలు తెలిపడం జరిగిందన్నారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి రాష్ట్రంలో ప్రశాంతంగా తిరగటానికి సైతం భయపడుతున్నారన్నారు. సిఎం జగన్ రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నాడని, త్వరలో జరగబోయే ఎన్నికలలో వైకాపాను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్మోహన్ యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, కోదండరామయ్య యాదవ్, చల్ల వీరాంజనేయులు, ఆర్.మల్లికార్జున, ఆర్సి మద్దిలేటి, బాలరంగన్న, ఎస్కే .వలి, ప్రతాపరెడ్డి, శివకిషోర్, అనుదీప్, కుళ్ళాయప్ప, మెట్టుపల్లి సుంకన్న, వెంగళాంపల్లె పరమేష్, పుల్లన్న, ఆదినారాయణ, సుంకన్న, రామచంద్రుడు, హెచ్ఆర్.పల్లి కంబగిరిరాముడు, హర్షవర్ధన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావుయాదవ్

# నేడు వెల్దుర్తి కలుగొట్ల సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్కు అంతరాయం

వెల్దుర్తి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంతోపాటు కలుగొట్ల సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు మూడవ శనివారం విద్యుత్ లైన్లు మరియు సబ్టేషన్ నిర్వహణలో భాగంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో ఒక ప్రకటనలో మాట్లాడుతూ కలుగొట్ల మరియు వెల్దుర్తి సబ్ స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు త్రీఫేస్ వ్యవసాయ విద్యుత్తు వేళలు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు మరియు 11 గంటల నుండి ఐదు గంటల వరకు ఈ విధంగా రైతులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న సిఐ హనుమంతు నాయక్

చాగలమర్రి,మేజర్ న్యూస్ : చాగలమరి మండలంలో దసరాఉత్సవాల్లో భాగంగా దసరా పర్వదినమును ప్రశాంతంగా జరుపుకోవాలని ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంత నాయక్ కోరారు. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అల్లర్లు ఆటపాటలు తావివరాదన్నారు. దసరా పండుగ రోజు చెన్నకేశవ స్వామి, అమ్మవార్లను ఊరేగింపు విషయంలో ఎలాంటి గొడవలు జరగరాదని కమిటీ బాధ్యతారహితంగా వ్యవహరించాలన్నారు. అలాగే ముత్యాలపాడులో కూడా జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు ఈ సమావేశంలో ఎస్సై రమణయ్య పీస్ కమిటీ సభ్యులు సిబ్బంది ఉన్నారు.

# పటిష్ట భద్రతాచర్యలు చేపట్టండి

– జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్

నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ : జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటి సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, డీటీఓ జీ.వి. శివారెడ్డి, డీఎస్పీలు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో గుర్తించిన 25 బ్లాక్ స్పాట్లలో పెండింగ్‌లో వున్న పనులను వచ్చే సమావేశం నాటికి పూర్తి చేయాలని మున్సిపల్, ఆర్‌అండ్‌బి, ఏపీఆర్‌టీసి అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు ఎన్‌హెచ్-40 రహదారి విస్తరణ, ఎన్‌హెచ్-44 రోడ్డులోని టోల్‌గేట్ నుండి డోన్ వరకు లైటింగ్ నిఘా కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా బేతంచర్ల, ఆళ్లగడ్డ, డోన్ తదితర ప్రాంతాల్లో గుర్తించిన 34 బ్లాక్ స్పాట్ల ప్రమాదకరమైన మలుపుల్లో స్పీడ్ బ్రేకర్లు, ప్రధాన హెచ్చరికల బోర్డుల ఏర్పాటుకు ఆర్‌అండ్‌బీ అధికారుల ప్రతిపాదనల మేరకు జాతీయ రహదారుల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డీటీఓ శివారెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# హిందీ పరీక్షలలో ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ

ప్యాపిలి, మేజర్‌న్యూస్ః దక్షిణ భారత హింది ప్రచార సభ ఆధ్వర్యంలో నిర్వహించిన హింది లోయర్ పరీక్ష ల్లో ప్యాపిలి పట్టణంలోని ప్రియదర్శిని స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు హెచ్ఎం పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత నెల 10వ తేదిన నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలు గురువారం వెలువడ్డాయని, పరిచయ పరీక్షకు 61 మంది విద్యార్థులు హజరుకాగా, 59 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో, ఇద్దరు విద్యార్థులు, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైయ్యారన్నారు. ప్రాథమిక పరీక్షకు 14 మంది విద్యార్థులు హజరుకాగా, అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు హెచ్ఎం అభినందించారు.

సూర్య

శనివారం 21 అక్టోబరు 2023

# 'వానాల' పీర్లచావిడికి ఆర్థిక సహాయం

**ఆర్థిక సహాయం అందించిన వేల్పుల ఆనంద్**



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**పాములపాడు,మేజర్‌న్యూస్:** పాముల పాడు మండల పరిధిలోని వానాల గ్రామంలో పీర్లచావిడి నిర్మాణం కొరకు గ్రామస్తులు కష్టమ్స్ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్‌ని కలిసి పీర్లచావిడి నిర్మాణానికి ఆర్థికంగా సహాయం చేయాలి అని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించి గ్రామస్తులకురూ.20 వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,అడిగిన వెంటనే ఆర్థిక సహాయం చేస్తే గొప్ప మన సున్న వ్యక్తి వేల్పుల ఆనంద్ అని అన్నారు నియోజవర్గంలో ప్రజలకు కుల మతాలకు అతీతంగా ఆర్థిక సహాయం అందిస్తూ సేవాగుణంలో ముందుకువెళ్తున్నారని మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూలు విద్యార్థుల చదువు నిమిత్తం తన సొంత నిధులతో లైబ్రరీ ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందారని ఏ సహాయం కావాలని తన దగ్గరికి వచ్చిన ప్రతి ఒక్కరికి లేదనకుండా తన వంతు సహాయం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు శంకర్ గౌడ్, ఎల్లగౌడ్, సంజీవ రాయుడు,అంకన్న, రుద్ర వరం శంకర్ గౌడ్ ,వినోద్ ,నరేంద్ర, మహి, మహానంది రెడ్డి, నరసింహ, చంద్ర, మాజీ సర్పంచ్‌రాముడు పాల్గొన్నారు.

# కర్నూలు వైద్యశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని కర్నూలు వైద్య కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైతే ప్రజల కోసం సేవ చేస్తూ తమ వృత్తిని కొనసాగిస్తారో వాళ్లే నిజంగా బతికినట్లు అన్నారు. వైద్యులు రోగుల పట్ల సింపతతితో కాకుండా ఎంపతీతో వైద్యం అందించాలన్నారు. ఈ ప్రొఫెషన్ డబ్బు సంపాదించుకునేందుకు కాదని, మంచిని, మానవత్వాన్ని పెంపొందించేదన్నారు. వైద్య వృత్తి విలువలను పెంపొదిస్తూ గొప్ప డాక్టర్లు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చింతాప్రభాకర్‌రెడ్డి, వైద్యశాల కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కరువుపై మంత్రులు నోరు విప్పడం లేదు..

**ముఖ్యమంత్రికి రైతులతో కలవడానికి సమయం దొరకడం లేదు.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ..**



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కళ్ళకు గంతలు కట్టుకొని పాలన చేస్తు ఒదని కర్నూలులో వర్షాలు లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. సీ ఎం జగన్ బటన్ నిక్కడమే కానీ పేద ప్రజల సమస్యలు పట్టవన్నారు.అలాగే రైతులు తమకున్న 5 ఎకరాల పొలంలో ఎకరాకు 30 నుండి 35 వేల దాక ఖర్చు చేశామని అన్నారు. దీంతో లక్షన్నర దాకా ఖర్చు పెట్టామన్నారు.కార్యక్రమంలో గిడ్డయ్య,భూపేష్, రంగన్న,భాష, చంద్రకాంత్, శీనప్ప, రంగస్వామి, యంకన్న,అశోక్,రాంనాథ్ యాదవ్,వీరచంద్ర, శీనప్ప, నరసన్న,శివరామిరెడ్డి,చంద్రకాంత్ రెడ్డి,ముని స్వామిలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో పసుపు నీళ్లతో టీడీపీ వినూత్న నిరసన

**సీఎం జగన్ ఆర్డీఎస్, తాగునీటి ప్రాజెక్టుల గురించి నోరెత్తలేదు**
**వంద పడకల ఆసుపత్రి ఎవరు మంజూరు చేశారో గుర్తు తెచ్చుకోవాలి**
**మాజీ ఎమ్మెల్యే బీవీ**



పసుపు నీళ్లతో రోడ్డును శుద్ధి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ, పార్టీ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరులో టీడీపీ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. గురువారం ఎమ్మిగనూరులో జగనన్న చేదోడు కార్యక్రమానికి వివర్స్ కాలనీ మైదానంకు వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనతో ఎమ్మిగనూరు అపవిత్రమైందని మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆరోపించారు. ఎమ్మిగనూరును పవిత్రం చేసేందుకు రోడ్డుపై పసుపు నీళ్లు చల్లి శుభ్ర కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేచెన్నాకేశవరెడ్డి,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు అభివృద్ధికి సంబంధించి ఒక్క మాటైనా మాట్లాడారా అంటూ ప్రశ్నించారు. టీడీపీ హయాంలో మంజూరు చేసిన ప్రాజెక్టులు ఆర్డీయస్, టెక్స్ టైల్స్ పార్కు, త్రాగునీరు ప్రాజెక్టులను గురించి కనీసం మాట కూడా ఎత్తలేదన్నారు. పైగా నాగలదిన్నె బ్రిడ్జికు నిధులు, ఎమ్మిగనూరు పట్టణంలో 100 పడకల ఆసుపత్రి తామే మంజూరు చేశామని అబద్దాలు చెప్పారన్నారు. స్థానిక ఎమ్మెల్యే హంద్రీ నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలన్న వినతి మినహాయిస్తే ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగింది శూన్యమన్నారు. వంద పడకల ఆసుపత్రి ఎవరి హయాంలో ఎవరు మంజూరు చేయించుకుని వచ్చారో గుర్తు తెచ్చుకోవాలని తెలిపారు. కరువుతో అల్లాడుతున్న రైతుల గురించి ఒక్క మాటైనా మాట్లాడారా సూటిగా ప్రశ్నించారు. కరువుతో అల్లాడుతుంటే కర్నూలు జిల్లా కూడా ప్రకటించలేదన్నారు. రైతుల పై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు. వైసిపి పార్టీ ఎమ్మిగనూరులో నిర్వహించిన సభా ప్రాంగణంలో పాటు వారి తిరిగిన రోడ్లను సైతం పసుపు నీళ్లతో శుద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాందాస్ గౌడ్, దయాసాగర్, తురేగల్ నజీర్, రంగస్వామి గౌడ్, రామకృష్ణ నాయుడు, కలీముల్లా, సుందర్ రాజు, మధుబాబు, చేనేత మల్లి, కటారి రాజేంద్ర, జయన్న, దేవేంద్ర, మండల అధ్యక్షుడు పార్లపల్లి మల్లికార్జున, దాదాసాహెబ్, కృష్ణ తేజ నాయుడు, డాక్యుమెంట్ రైటర్ రవి, శంకర్ గౌడ్, శిల్పి భాస్కర్, కొండన్న గౌడ్ తదితరులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన జిల్లా కలెక్టర్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని సర్వజన వైద్యశాల సూపర్‌స్పెషాలిటీ బ్లాక్ న్యూరాలజీ వార్డులో చికిత్స పొందుతున్న నరసింహులను శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.సృజన పరామర్శించారు. అనంతపురం జిల్లా బెడుగుప్ప మండలం ఆవులెన్న గారమానకి చెందిన రైతు నరసింహులు ఈ సంవత్సరం మే 28న కళ్యాణదుర్గం మండలంలోని చాపిరి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై జ్ఞాపకశక్తిని కోల్పోయాడు. వీరి కుటుంబ ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మిగనూరు పర్యటనలో కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నరసింహులు పరామర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు సర్వజన వైద్యశాలలో గత మూడు వారాలుగా నరసింహులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. అవసరమైన చికిత్సను డాక్టర్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. అవసరమైతే వైద్యుల సలహాలు, సూచనలతో కూడిన రిపోర్టును సీఎంకు అందజేస్తామని తెలిపారు. పేషెంట్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరక రూ.6.50లక్షల ఆర్థిక సహాయం అందినట్లు తెలిపారు.



పరామర్శిస్తున్న కలెక్టర్ జి.సృజన

# జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** సీఎం జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన వచ్చిందని సర్పంచు ముజబూర్ రహిమాన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దూదేకొండ గ్రామంలో ఆరోగ్య సురక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలను ఆర్థిక కుటుంబాలను ఏదిగేందుకు, ఆరోగ్యంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజలు వైద్యనిమిత్తం 450మంది వైద్యం చేయించుకున్నారు. వైద్యనిపుణుల సమక్షంలో అనారోగ్యంతో ఉన్న ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తారన్నారు. పంచాయతీ సెక్రటరీ మునిస్వామి, గ్రామ ఉప సర్పంచు ఉచ్చీరప్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# అభివృద్ధి ఎక్కడా అని ప్రశ్నించడం.. అభివృద్ధి చేతగాని టిడిపికే సాధ్యం

**గ్రామాన్ని, గ్రామస్తుల సమస్యలను గాలికి వదిలేసి అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం**
**వచ్చే నెల వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం**
**213 మంది గ్రామస్తులకు ఇళ్ళ పట్టాల పంపిణీ వైకాపాకే సాధ్యం**
**మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**
**మంత్రి బుగ్గనకు బ్రహ్మరథం పట్టిన ధర్మారం గ్రామప్రజలు**

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని కళ్ళారా చూస్తూ కూడా అభివృద్ధి ఎక్కడా అని ప్రశ్నిచండం, అభివృద్ధి చేయడం చేతగాని తెలుగుదేశం పార్టీ నాయకులకే సాధ్యమైందని ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో రూ.20.80లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని మంత్రి బుగ్గన చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిధంగా ఎన్నో ఏళ్ళుగా ధర్మారం గ్రామస్తులకు కళగా మారిన ఇళ్ళపట్టాల పంపిణీ కార్యక్రమం ద్వారా సుమారు 250 మంది కుటుంబాలకు ఇంటి పట్టాలను మంత్రి బుగ్గన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా కూడా జరగని అభివృద్ధి ఒక్క డోన్ నియోజకవర్గంలో జరుగుతుందని, అలాంటి అభివృద్ధిని చూసి సంతోషించాలి గాని కంటికి కనిపిస్తున్న అభివృద్ధిని చూస్తూ కూడా అభివృద్ధి ఎక్కడా అని తెలుగుదేశం పార్టీ నాయకులు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ధర్మారం గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ళనాటి కళ అయినటువంటి ఇంటి పట్టాలను నేడు వైకాపా ప్రభుత్వ హయాంలో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

అర్హులైన వారందరికీ అందజేసి గ్రామస్తుల కళ్లలో ఆనందం చూస్తూ కూడా అభివృద్ధి ఎక్కడా అనడం దారుణమన్నారు. అదేవిధంగా ధర్మారం గ్రామ ప్రజలు సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఏనాడు కూడా సెల్ టవర్‌ను కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి టిడిపిదేనన్నారు. కాని వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఇటు గ్రామ అభివృద్ధితోపాటు సెల్‌టవర్‌ను కూడా ఏర్పాటు చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించిన ఘనత వైకాపాదేనన్నారు. కేవలం ఓట్ల కోసమే నేడు ప్రజల వద్దకు వచ్చి ఇంటి పట్టాలిస్తాం అంటూ కళ్ళబొల్లి మాటలు చెప్పి, ప్రజలను మభ్యపెట్టడం జరుగుతుందని, ఎక్కడ నుండి పట్టాలు ఇస్తారని, నియోజకవర్గం మొత్తం ఇంటి పట్టాలివ్వాలంటే కోట్ల రూపాయాలు అవసరం అవుతుందని, కేవలం డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ సుబ్బారెడ్డి తన వ్యక్తిగతంగా మాటలు చెబుతున్నాడే గాని, టిడిపి అధిష్టానం నుండి ఎటువంటి హామి లేదని, అలా అయితే ఆయన సొంత డబ్బులతో భూములు కొనుగోలు చేసి ఇస్తారా అని ప్రశ్నించారు. కావున రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజల ముందు చేసే జిమ్మిక్కులు ఇక చెల్లవని, రాబోయే రోజులలో వైకాపా అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. అనంతరం అర్హులైన వారికి మంత్రి బుగ్గన చేతుల మీదుగా గ్రామస్తులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. అంతకుముందు మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో నూతనంగా రూ.20లక్షలతో నిర్మించిన ఎస్సి కమ్యునిటీ హాల్‌ను ప్రారంభించారు. అదేవిధంగా డోన్ పట్టణంలోని వాని మల్టిస్పెషాలిటీ ఆసుపత్రిని కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాంతో కలిసి ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపి మీట్ కార్పోరేట్ చైర్మన్ ఎం.శ్రీరాములు, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు టి.రామచంద్రుడు, డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ధర్మారం సర్పంచ్, డోన్ ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి, తహశిల్దార్ విద్యాసాగర్, 13వ వార్డు కౌన్సిలర్ టిఈ.దినేష్‌గౌడ్, డోన్ మండల వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ వై.భాస్కర్‌రెడ్డి, కోకన్వీనర్స్ తోపిరెడ్డి కృష్ణారెడ్డి, మిద్దె మధు, ధర్మారం, ఎర్రగుంట్ల గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు, ధర్మారం గ్రామస్తులు పాల్గొన్నారు.



# పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష

**గృహసారధుల, సచివాలయాల కన్వీనర్ దేశాయ్ సమీర్ కుమార్ రెడ్డి**





**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోనే ప్రజలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని గృహసారధుల సచివాలయాల కన్వీనర్ దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో జరిగినజగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. అనంతరంఆయన మాట్లాడుతూగతంలో ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లేవా రని,అయితే ప్రస్తుతం మన జగనన్న ప్రభుత్వం వచ్చాక ప్రజల ఇంటి వద్దకే ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడం జగనన్నతోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహకారంతో పత్తికొండ నియోజకవర్గ ంలోని వెల్దుర్తి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా మని తెలిపారు. ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించి 11 రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ జగనన్న ఆరోగ్య ఉచిత వైద్య శిబిరానికి లక్ష్మీ నగరం గ్రామ పంచాయతీ పరిధిలోని దాదాపు 1362 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంగా గోవర్ధనగిరి పీ. హెచ్. సి పరిధిలోని లక్ష్మి నగరం గ్రామం నమోదు అయినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు, డాక్టర్లు తెలియ జేశారు. ఇంతటి ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన గ్రామ వైసీపీ నాయకులు సమీర్ కుమార్ రెడ్డికి కృతజ్ఞత లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ రాజు ,పంచాయితీ కార్యదర్శి దేవమ్మ, మాజీ సర్పంచ్ నాగభూషి,సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆపన్న హస్తం

- కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా 6 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం
- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులు అందజేత
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** నిరుపేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆపన్న హస్తం అందించారు. ఏదలకు సాయం చేయడంలో తానెప్పుడూ ముందుంటానని నిరూపించారు. కష్టాల్లో ఉన్నవారి బాధలు విని కరిగిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ వద్ద పలువురు తమ కష్టాలను చెప్పి, ఆర్థిక సహాయం కోరుతూ ముఖ్యమంత్రికి వినతులు అందించగా తప్పకుండా ఆదుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వెంటనే ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ జి.సృజనకు ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లబ్దిదారులను పిలిపించి శుక్రవారం తన కార్యాలయంలో 6మంది బాధిలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయంతోపాటు అనారోగ్యంతో బాధపడుతునన వారికి తదుపరి వైద్య సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, అలాగే ఉద్యోగాలు అడిగిన వారికి ఉపాధి కల్పన దిశగా అవకావాశాలు కల్పించేందుకు దృష్టి పెట్టామని కలెక్టర్ వివరించారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న జిల్లా కలెక్టర్

# ఓట్లు, నోట్ల, సీట్లపై ఉన్న శ్రద్ధ రైతులను పట్టించుకోని సీఎం జగన్

- ఎండిపోయిన పంట పొలాలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పరిశీలన



పంట పొలాలను పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యేలు ఓట్లు, నోట్ల, సీట్లపై ఉన్న శ్రద్ధ రైతులను పట్టించుకోవడంలో విఫలం చెందారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం 104 బసాపురం ఎస్ఎస్ ట్యాంకును సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్యతో కలిసి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎస్ఎస్ ట్యాంకు పనులు నాసిరకంగా నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు వేదావతి ఆర్డీఎస్ కుడి కాల్వ, గుండ్రేవుల ప్రాజెక్టు స్థిరీకరణ పనులు పూర్తి చేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జిల్లాలో కరువు వచ్చినప్పటికీ రైతుల పొలాలను ఎమ్మెల్యేలు, మంత్రులు పరిశీలించడం లేదని రైతుల పట్ల ప్రేమ లేదని గుర్తు చేశారు. రైతులు పెట్టుబడులు పెట్టి సకాలంలో వర్షాలు లేక కరువుతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. అనంతరం నారాయణపురం గ్రామంలో వేరుశెనగ, మిర్చి పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీరెడ్డి, సీపీఐ మండల పట్టణ కార్యదర్శి సుదర్శన్, కల్లుబావి రాజు, కార్యదర్శులు నరసప్ప, విజయ్, హర్షద్, రైతు సంఘం నాయకులు ఎల్లప్ప, కౌలు రైతు సంఘం నాయకులు సత్యనారాయణ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతిదేవి అలంకారంలో శ్రీ కాళికామాత అమ్మవారు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగర్‌లో వెలిసిన శ్రీ కాళికామాత ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 6వ రోజు అయిన శుక్రవారం శ్రీ కాళికామాత అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవి అలంకారం చేసి పూజలు నిర్వహించారు. శ్రీ సరస్వతిదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తుల దర్శనార్థం కొలువు మండపంలో ఉంచారు. శ్రీ సరస్వతిదేవి అలంకారంలో ఉన్న కాళికామాత అమ్మవారికి ఉదయం బి.రామకృష్ణ చార్యులు దంపతులు, దురుగడ్డ రామకృష్ణమాచార్యులు దంపతులు, వరలక్ష్మి కుటుంబ సభ్యులు, సాయంత్రం గోపాల్ ఆచారి దంపతులు, దురుగడ్డ బద్రీ నారాయనాచార్యులు దంపతులు, తూనికపాటి కోటేశ్వరరావు దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించి పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ చక్రానికి కుంకుమార్చనలు చేశారు. శ్రీ కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షులు శిల్పి దురుగడ్డ రవీంద్రాచార్యులు ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కాళికామాత అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళికామాత ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.



# మహా సరస్వతి దేవి అలంకారంలో వాసవీ మాత

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 6వ రోజు అయిన శుక్రవారం శ్రీవాసవిమాతను శ్రీ మహా సరస్వతిదేవి అలంకారంలో అలంకరించి పూజలు నిర్వహించి భక్తుల దర్శనార్థం కొలువు మండపంలో ఉంచారు. ఆలయ ప్రాంగణంలో అర్చకులు సరస్వతి, ప్రణవ, శ్రద్ధ మేధా సూక్త, కృష్ణాష్టక, దక్షిణామూర్తి హెూమం నిర్వహించారు. రాత్రి సంగీతవిభావరి కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొని శ్రీ వాసవి మాత అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



మహా సరస్వతి దేవి అలంకారంలో వాసవి మాత

# సరస్వతి దేవి అలంకారంలో వాసవీమాత



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కొండాపేటలో గల శ్రీ వాసవీ కన్యకాపరమే శ్వరీ ఆలయంలో వాసవీమాత దసర శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారంనాడు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించి వారి మొక్కును తీర్చుకున్నారు. ఆర్యవైశ్య సంఘం , ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మండల సభ్యులు గాధంశెట్టి వేనుగోపాల్, శ్రీరామ సుబ్రమణ్యం, సము ద్రాల చక్రపాణి, గౌరవ సలహాదారుడు రవికుమారు, ఉపాధ్యక్షుడు నల్లగట్ల శివయ్య, గుండా శ్రీనివాసులు, బింగిమళ్ల హనుమాన్, జక్కుల నాగరాజు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు చాగలమర్రి, గ్రామాలలో దసరా ఉత్సవాలను శుక్రవారం ఆయా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని సరస్వతి దేవి అలంకారంలో అలంకరించారు. అమ్మవారికి నవగ్రహ పూజ, దీక్షా హెూమం,రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారిని సరస్వతి దేవి అలంకారంలో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ముడియం నరసింహ శెట్టి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు



అమ్మవారిని పూజిస్తున్న వీరశైవమఠం పీఠాధిపతి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్ల తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవి నవరాత్రులలో బాగంగా శుక్రవారం భక్తి శ్రద్ధలతో భక్తులు అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మండల కేంద్రమైన గోనెగండ్లలోని అమ్మవారి దేవాలయంలో సరస్వతి దేవి అలంకరణలో వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి ప్రత్యేక పూజ చేశారు. పట్లువస్త్రలతోఅలంకరించారు. అలాగే సంతమార్కెట్ ప్రాంగణం నందు అమ్మవారి విగ్రహన్ని నవరాత్రుల సందర్భంగా మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకుపూజ, కుంకుమార్చన, మహామంగళహారతి పూజలు నిర్వహించారు.

## సూర్యనారాయణస్వామి ఆలయంలో

# ఘనంగా దసరా ఉత్సవాలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :**

నగరంలోని శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు మహాసరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేష అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఖడ్గమాల, లలిత సహస్రనామాలతో అర్చన చేశారు. అనంతరం చండీహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు.



మహాసరస్వతి అలంకరణలో అమ్మవారు

సూర్య

శనివారం | 21 అక్టోబర్ 2023

## అన్నదానానికి విరాళాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రతి నిత్యం భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ఇరువురు భక్తులు విరాళాలు అందజేశారు. సికింద్రాబాద్ తార్నాకాకు చెందిన ఎలమంచిలి నవీన్ రూ.20,232, ఎలమంచిలి ప్రవీణ్ రూ.10,116లు విరాళంగా అందజేశారు. శుక్రవారం అన్నదాన విరాళ కేంద్రంలో ఈ మొత్తాన్ని దాతలు అందజేయగా వారికి ఇన్‌స్పెక్టర్ నాగభూషణం బాండును అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు.


అన్నదానానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

### అంకిత భావంతో

## వైద్య సేవలందించడమే ధ్యేయం : ఐఎంఎ

### –వైద్యులంతా కలిసి ఉంటేనే సమస్యల పరిష్కారం

### – నూతన వైద్యుల అసోషియేషన్ ఏర్పాటు



మెడికల్ అసోషియేషన్‌ను కమిటిని ఎన్నుకుంటున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అంకిత భావంతో మెరుగైన వైద్యం అందించడంతో పాటు వైద్యుల సమస్యలపై పోరాడడమే ఐఎంఎ ధ్యేయమని ఇండియన్ మెడికల్ అసోషియేషన్ నాయకులు డాక్టర్ కృష్ణ, డాక్టర్ నాగన్న, డాక్టర్ గోవిందు, డాక్టర్ వంశీ, డాక్టర్ రాయుడు, డాక్టర్ గౌరినాథ్,డాక్టర్ ప్రసన్న లక్ష్మి, ప్రసన్నలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని చక్రంహోటల్ సమావేశ భవనంలో ఐఎంఎ ఆధ్వర్యంలో వైద్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో అనేక రోగాలతో ప్రజలు సతమతమవుతూ వైద్యులనే దైవంగా భావిస్తు వారిపై నమ్మకంతో వైద్య సేవలకోసం వస్తున్నారని, అలాంటి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకిత భావంతో మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. భగవంతుడు ఆయువు పోస్తే ఆ ఆయువును నిలబట్టే అదృష్టాని దేవుడు తమకు ఇచ్చాడని, దైవంతో సమానమైన ఈ వృత్తిని చేయడం గౌరవంగా ఉందని, ప్రజలకు తమవంతు వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. అయితే అలాంటి వైద్యులు కూడా వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేసేందుకు ఐఎంఎ ఎప్పుడు తోడుంటుందని అన్నారు. ఇంత వరకు ఐఎంఎ కమిటి లేదని, అందుకే నూతనంగా వైద్యులతో కమిటిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వైద్యులు పాల్గొన్నారు.

### జగనన్న ఆరోగ్య సురక్షను

## ప్రజలు సద్వినియోగం చేసుకోండి : చల్లా శ్రీలక్ష్మీ

**అవుకు, మేజర్‌న్యూస్ :** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైసీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని అవుకు మండల జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సచివాలయం 3 పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సందర్శించారు. అనంతరం చల్లా శ్రీ లక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద వైద్య సేవలు అందించేందుకు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు ఇతర వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ సర్వేలు నిర్వహిస్తున్నారని అన్నారు. శిబిరానికి హాజరయ్యే రోగులను అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ క్రింద ఎంప్యానెల్ చేసి ఆసుపత్రులకు పంపుతారని ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా చరన్ రెడ్డి, అవుకు మండల ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌శాడి సిబ్బంది, వైసీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


డాక్టర్లతో మాట్లాడుతున్న చల్లా శ్రీలక్ష్మి

### అందరూ ఆరోగ్యంగా ఉండాలనే

## జగనన్న ఆరోగ్య సురక్ష

**దేవనకొండ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతోనే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని వైకాపా ఆలూరు నియోజకవర్గ నాయకురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు.గురువారం మండల ఫరిదిలోని జిల్లెడుబుడకల గ్రామంలో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు పలు అనారోగ్యాలకు గురవుతూ చికిత్సలు చేయించుకునే స్థోమత లేక కృంగి పోతున్నారని కావున వారి ఇబ్బందులను పసిగట్టిన మన ముఖ్యమంత్రి గ్రామ స్థాయిలోనే ఆరోగ్య సమస్యలు తెలసుకొని వారికి తగిన చికిత్సలు అందించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య సమస్యలను వైద్య సిబ్బందికి తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి రామచంద్ర నాయుడు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలపై ఆరాతీస్తూ..

## ఆప్యాయంగా పలకరిస్తూ..

**గడివేముల, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రమంతా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని కె.బొల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇది జగన్ పరిపాలన అంటూ పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి పథకాలను ప్రజలకు వివరించారు. సమస్యలపై ఆరాతీస్తూ..ఆప్యాయంగా ప్రతిఒక్కరిని పలకరిస్తూ ముందుకు సాగారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఉన్న గడప గడపకు వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల వల్ల కుటుంబాలకు ఎంత లబ్ధి చేకూరిందో తెలుసుకున్నారు. గ్రామంలో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, బొల్లవరం భూపాల్‌రెడ్డి, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, సొసైటి చైర్మన్ చంద్రశేఖ ర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, చిందుకూరు వెంకటకృష్ణారెడ్డి, రఘుమాధవరెడ్డి, ఎల్లారెడ్డి, రాజారెడ్డి, కరిమెద్దెల పుల్లయ్య, కొర్రపోలూరు సుబ్బారెడ్డి, మూలింటి మాలిక్‌బాషా, దుర్వేసి పోతిరెడ్డి పరమేశ్వర్‌రెడ్డి, బండపల్లి రమేష్, సిద్ధం రాఘవయ్య, గని రామలింగేశ్వర్‌రెడ్డి, ఒండుట్ల రవి, వైస్ ఎంపీపీ కాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

## మా కుటుంబాలను ఆదుకున్న జగనన్న


సంక్షేమ పథకాలను చదివి వినిపిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో 160వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయ అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా ముందుకు తీసుకుని వెళుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఒక్క చాబోలు గ్రామంలోనే రూ.4కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం నాయకులు సంక్షేమ అభివృద్ధిని ఓర్వలేక ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఎన్ని కుప్పిగంతులు వేసినా తెలుగుదేశం నాయకులను ప్రజలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీఓ సుగుణశ్రీ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ చెన్నయ్య, ఉప సర్పంచ్ హుశేన్, రాజగోపాల్‌రెడ్డి, మదారసా, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

### – 580 మందికి వైద్య సేవలు

### – డాక్టర్ బాలకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ బాలకృష్ణారెడ్డి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న జగన్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని డాక్టర్ బాలకృష్ణారెడ్డి, సర్పంచు శంకరమ్మలు పేర్కొన్నారు. శుక్రవారం ఆస్పరి మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో సర్పంచు శంకరమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య సురక్ష కేంద్రానికి హాజరైన డాక్టర్లు భాస్కర్‌రెడ్డి, కల్పన, మాధవిలత, శశికిరణ్‌లు రోగులకు, ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్, సర్పంచులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం ఉంటారేమోనని ప్రభుత్వం భావించి వారి ఆరోగ్యం బాగు చేసుకోవడం కోసం వైసీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని శ్రీకారం చుట్టి వైద్య సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. కావున ప్రజలందరూ ఉచిత వైద్య కేంద్రాలకు హాజరై తమ ఆరోగ్యాలను బాగు చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షలు మొదలుకొని ఎముకలు, కిడ్నీలు, కడుపునొప్పి, తదితర వ్యాధులతోపాటు అన్ని రోగాలకు శిభిరాల్లో ఉచిత చికిత్సలు అందిస్తామన్నారు. చికిత్సలతోపాటు మందులను కూడ పంపిణీ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు కూడ జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాల్లో పాల్గొని వైద్య సేవలను పొందాలన్నారు. స్త్రీల వ్యాధులకు సంబంధించి బాలింతలకు స్త్రీ వ్యాధి నిపుణులచేత చికిత్స అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ నరసప్ప, సచివాలయ క న్వీనర్ రాజన్న, పంచాయతీ సెక్రటరీ నబీసాబ్, విఆర్‌ఓ రామాంజిని, ఎఎన్ఎం రజిత, నాయకులు రంగన్న, తిక్కయ్య, పాండు, ఓబులేష్, సిహెచ్ఓ, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి, వాలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి

### – మహాశక్తి కన్వీనర్ గంగాదేవీ


సమావేశంలో మాట్లాడుతున్న గంగాదేవి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హాయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందడం జరుగుతుందని శ్రీశైలం నియోజకవర్గం మహాశక్తి కన్వీనర్ గంగాదేవి తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సంతజూటూరు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాదేవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు మాయ మాటలు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మబ్యపెట్టి గెలుపొందిన తర్వాత సంక్షేమ పథకాలకు అర్హతలను ఏర్పాటు చేస్తూ అర్హులైన వారందరికీ లేనిపోని అడ్డంకులు కల్పిస్తూ పథకాలను కొందరికి మాత్రమే పరిమితం చేశారని అన్నారు. అదే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ దీపం పథకం ద్వారా మహిళలు అందరికి గ్యాస్ సిలిండర్లు అందజేస్తూ పొదుపు మహిళలకు విరివిగా రుణాలు అందించి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తెలుగుదేశం ప్రభుత్వం తోడ్పాటు అందించిందని ఆమె తెలిపారు. రాయలసీమ సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం దివంగత నేత, ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పుణ్యమేనని ఆమె తెలియజేశారు. కాబట్టి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించుకుని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచెర్ల సురేష్‌రెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, పలచాని మహేశ్వర్‌రెడ్డి, పలచాని పక్కిరెడ్డి, చాంద్‌బాష, నామాల మధు, తిరుపాలయ్య యాదవ్, తాటికొండ బుగ్గరాముడు, జాకీర్ ఖాన్, ఐటీడీపీ రసూల్‌బాషా, తాటికొండ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**కల్లూరు సింగిల్‌విండో సొసైటీ ప్రహరీ గోడ ప్రారంభం**

**కేడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ ఎస్.వి విజయమనోహరి**



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** సొసైటీల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని కేడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ ఎస్ వి విజయ మనోహరి అన్నారు. కల్లూరు సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేడీసీసీ బ్యాంకు చైర్పర్సన్ ఎస్ వి విజయ మనోహరి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కల్లూరు సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులు జి శివ శంకర్ రెడ్డి అధ్యక్షతన ప్రహరీ గోడను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు. కల్లూరు సహకర పరపతి సంఘము భవన మునకు ప్రహరీ గోడ కార్యాలయానికి రక్షణగా ఉంటుందని తెలిపారు. అందరి సలహాలు సూచనల తో పాణ్యం నియోజకవర్గం లో బ్యాంకు సేవలను విస్తృత ము చేస్తున్నామని తెలిపారు. రైతు లకు మరింత మెరుగైన సేవలతో కేడిసిసి బ్యాంక్ అభివృద్ధి లో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమం లో సి ఈ ఓ రామాంజనేయులు, కె డి సి సి బ్యాంకు డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి , సింగల్ విండో ప్రసిడెంట్ శివశంకర్ రెడ్డి, డైరెక్టర్ లు సుబ్బారెడ్డి , బలవర్ధ రాజు డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక కార్పొరేటర్లు సర్పంచులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీదేవిగా అమ్మవారు



కల్లూరు వాసవి టెంపుల్ అమ్మవారు శ్రీ రాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనం

**కల్లూరు మేజర్ న్యూస్:** కల్లూరు అర్బన్ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఆరవ రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి పుష్పాలంకారం, సహస్రమార్చన, మంగళ హారతి ఇచ్చారు. శ్రీ సరస్వతి దేవిగా అమ్మవారు భక్తాదు లకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వాసవి మాత టెంపుల్ ప్రెసిడెంట్ సి. రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ జి.రాముమలింగే శ్వర్, సెక్రెటరీ ఈ. సత్యనారాయణమూర్తి, ట్రెజరీ ఈ.రంగనాయకులు, మెంబర్స్ రామకృష్ణ, రవీంద్రుడు, అభిమన్య కుమార్, రామ్ మనోహర్, కిషోర్, నవీన్ కుమార్, సుధాకర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు



దోమలు వ్యాప్తి చెందకుండా మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో పలు కాలనీల్లో నీరు నిల్వ, మురికికాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయని భావించి వాటి నియంత్రణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం డ్రై డేలో భాగంగా నగరంలోని పలు కాలనీల్లో దోమల వృద్ధి, నివారణ, దోమకాటు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయా కాలనీల ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో మురికినీరు నిల్వ ఉండి దోమలకు నిలయాలుగా మారుతున్నాయని, వాటి వల్ల డెంగ్యూ మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే మురికి కాలువలు శుభ్రం చేయడంతోపాటు చుట్టూ పక్కల పరిసరా లను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరకుండా ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సిబ్బంది పాల్గొన్నారు.

# చీని పంటల పరిశీలన



రైతులకు సూచనలు ఇస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పూడిచెర్ల, ఓర్వకల్లు గ్రామాల్లో రైతులు సాగు చేసిన చీని పంటలను జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ రామక్రిష్ణరావు, మండల వ్యవసాయాధికారి సుధాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చీని తోటలలో ఆకుముడత, వేరుకుళ్లు తెగుళ్లు ఆశించి నష్టం కలుగజేస్తున్నట్లు గమనించామన్నారు. ఈ తెగుళ్లను నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించామన్నారు. రైతులు వ్యవసాయాధికారులు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తే పంటల దిగుబడులు పెరుగుతాయన్నారు. వారి వెంట ఆర్‌బీకే అధికారులు అమీర్‌ఖాన్, సతీష్ పాల్గొన్నారు.

# వైయస్ఆర్ బీమా పేదలకు వరం



బాధితులకు 10వేల రూపాయలు అందజేస్తున్న వైకాపా నాయకులు

**కోసిగి, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు ఆరోగ్యం క్షీణించడం వంటి కారణాలవల్ల చనిపోయిన వ్యక్తులకు వైయస్ఆర్ భీమా ఓ వరంలాంటిదని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మాంతేష్‌స్వామి అన్నారు. శుక్రవారం 7వ వార్డుకు చెందిన మాజీ తెలుగుదేశం నాయకులు బుష్షప్ప కుమారుడు శివప్ప అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. మృతిచెందిన వ్యక్తికి వైయస్ఆర్ భీమా పథకం కింద నమోదు కావడంతో లక్ష రూపాయలు భీమా సౌకర్యం ఆకుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మాంతేష్‌స్వామి, 1వ వార్డు సచివాలయం కన్వీనర్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, మురళీరెడ్డి ఆదేశాల మేరకు 10వేల రూపాయలు అందజేయడం జరిగింది. మిగిలిన 90వేల రూపాయలు మృతుడి భార్య అకౌంట్‌లోకి జమ కావడం జరుగుతుందన్నారు.

# 21న ప్రత్యేక విద్యుత్ అదాలత్

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21వతేదీన ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓబులేసు, ఎస్ఈ ఉమాపతి శుక్రవారం తెలిపారు. నగరంలోని విద్యుత్ భవన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు రామ్మోహన్, సాంకేతిక సభ్యులు అంజనికుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పేద ప్రజలకు జగనన్న సురక్ష భరోసా

**– జడ్పీటీసీ పులికొండ నాయక్**



మాట్లాడుతున్న జడ్పీటీసీ పులికొండనాయక్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి భరోసా అని జడ్పీటీసీ పులికొండ నాయక్ అన్నారు. శుక్రవారం ఎర్రగుడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైసీపీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జిట్టా నగేష్‌యాదవ్, నారాయణనాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పులికొండ నాయక్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ హరిత, డాక్టర్ ప్రతిమల ఎంతో విజయ వంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్, హరిత, డీపీఎం మేరీదాస్, సీహెచ్‌ఓ కుమార్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు రామక్రిష్ణ, గీత, వీఆర్వో లక్ష్మి, వైసీపీ నాయకులు గోవిందరాజులు, కొట్టాల సయ్యద్‌హుస్సేన్‌బాష పాల్గొన్నారు.

**నూరుబాషా దూదేకుల సింహగర్జనను**

# విజయవంతం చేయండి

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** నూరు భాష దూదేకుల సింహగర్జనను విజయవంతం చేయాలని దూదేకుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దూదేకుల క్రాంతి అన్నారు. శుక్రవారం ముస్లిం షాదిఖానలో ఏర్పాటుచేసిన ముస్లిం దూదేకుల ఆత్మీయ సమ్మేళనన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దూదేకులను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర జనాభాలో 8 శాతం ఉన్న దూదేకులు విద్య వైద్య రంగాలలో వెనుకబడ్డారని, వారికి దమాషా ప్రకారం రాజకీయ సీట్లు ఇవ్వాలని అన్నారు. అక్టోబర్ 29వ తేదీన గుంటూరులో జరిగే దూదేకుల సింహగర్జనకు దూదేకుల సోదరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల దూదేకుల కమిటీ సభ్యులు విలేకరి దస్తగిరి, మహబూబ్ బాషా, కమల్, అమ్మని పెద్దయ్య,పి. భాష, సుల్తాన్, ఐస్ కమాల్, పి.కమల్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధులు లేక

# ఇబ్బంది పడుతున్న సర్పంచులు

**– వైకాపా ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు నిధుల కొరత**

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు నిధుల కొరత ఏర్పడిందని టీడీపీ యువనాయకుడు, ఎద్దులదొడ్డి సర్పంచ్ రాములవిజయ్ ఆవేదన చెందారు. శుక్రవారం ఎద్దులదొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదన్నారు. అలాగే కేంద్రం కేటాయిస్తున్న నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించకుడా వేరే పథకాలకు మళ్లించడం జరుగుతుందన్నారు. దీంతో గ్రామ పంచాయతీలలో సర్పంచులు అభివృద్ధి పనులు చేయలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు న్యాయబద్ధంగా రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజలకు స్వచ్ఛమైన జలంను అందజేయడమే లక్ష్యం

**–శిల్పా సేవా సమితి మినరల్ వాటర్ ప్లాంట్**



ఉచిత మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న శిల్పా రవిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 23వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే శిల్పా ఉచిత మినరల్ ప్లాంటును ప్రారంభించారు. నంద్యాల ప్రజలకు తమవంతు సేవాలను అందించడమే కర్తవ్యంగా భావించి శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో 23వ వార్డు పరిధిలో 35వ శిల్పా ఉచిత మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెలే అన్నారు. మున్సి పల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వార్డు కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, వార్డు ఇన్‌చార్జి పార్థుడు, సోమశేఖర్‌రెడ్డి, సాయిరాం రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా శిల్పా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షి తమైన నీటిని అందజేస్తున్నామన్నారు. నంద్యాల ప్రజలకు తమవంతు సేవలందించడం కర్తవ్యంగా భావిస్తున్నామని శిల్పా సేవాసమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కుల, మతాలాకు అతీతంగా నిరంతరాయంగా నిర్విరామంగా సేవలను అందిస్తున్నామ న్నారు. నూనెపల్లె ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు.



ఉచిత మినరల్ వాటర్‌ను మహిళకు అందజేస్తున్న శిల్పా రవి

సూర్య

శనివారం 21 । అక్టోబరు 2023

# మహాసరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు











**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద అమ్మవారిశాలలో సరస్వతిదేవి, చిన్నఅమ్మవారిశాలలో మహా సరస్వతి దేవి అలంకరణ, నిమిషాంబ దేవి ఆలయంలో సరస్వతిదేవి, అయ్యప్పస్వామి ఆలయంలో సరస్వతిదేవి, కల్లూరు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సరస్వతిదేవి అలంకరణ కల్లూరు అమ్మవారిశాలలో జడ్జి ప్రతిభాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి దంపతులు కల్లూరు కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన కుంకుమార్చన పాల్గొన్నారు. వారికి దేవస్థానం తరపున రాజశేఖర్ స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జడ్జి ప్రతిభాదేవి



కుంకుమార్చనలో పాల్గొన్న ఎస్వీ దంపతులు

## కల్లూరు అమ్మవారిశాలకు రూ.1 కోటి భారీ విరాళమిచ్చిన టి.జి భరత్

### ప్రజా సేవలో టిజివి సంస్థలు ముందుంటాయన్న టి.జి భరత్





**కర్నూలు, మేజర్ న్యూస్ :** కల్లూరులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంకు టిజివి సంస్థల చైర్మన్, కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ రూ. కోటి భారీ విరాళం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి శాలకు వెళ్లిన ఆయన అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆయన ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడి అమ్మవారి శాలకు సంబంధించి నూతనంగా నిర్మించబోయే శ్రీ టి.జి లక్ష్మీ వెంకటేష్ వాసవి అతిథి గృహం కోసం టిజివి సంస్థల తరుపున ఈ విరాళం అందించారు. ముందుగా తక్షణ పనుల నిమిత్తం రూ. 50 లక్షల చెక్కు అందించారు. త్వరలోనే మరో రూ. 50 లక్షలు ఇస్తానని టి.జి భరత్ తెలిపారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూలులోని అమ్మవారి శాలతో పాటు కల్లూరు అమ్మవారి శాలకు వచ్చే భక్తులు ఉండేందుకు, ఫంక్షన్లు జరిగితే భక్తుల నివాసం కోసం అతిథి గృహం చాలా అవసరమన్నారు. అందుకే భక్తుల సౌకర్యార్థం తాము ముందుకు వచ్చి ఈ విరాళమిచ్చినట్లు చెప్పారు. ప్రజలకు సేవ చేయడంలో తమ కుటుంబం ఎప్పుడూ ముందుంటుందన్నారు. వచ్చే సంవత్సరం దసరా పండుగ సమయానికంతా ఈ అతిథి గృహం భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా వేగంగా నిర్మించాలని ఆలయ కమిటీకి తాను సూచించినట్లు భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా ట్రస్టు చైర్మన్ సి. రాజశేఖర్, ఇల్లూరు రంగనాయకులు, ఇల్లూరు లక్ష్మయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయినీగా కామేశ్వరీ అమ్మవారు

**– అశ్వ వాహనం పై గ్రామోత్సవం – వైభవంగా సాగుతున్న దసరా వేడుకలు**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో దేవీ శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం కాత్యాయినీ దుర్గ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజున విశేష పూజలను నిర్వహించారు. మూలవిరాట్‌లైన శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లకు విశేష ద్రవ్య అభిషేకార్చన పూజలు నిర్వహించారు. అనంతరం నేటి ఉభయ దాతలైన 20 మందిని కంకణదారులను చేసి గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ పూజలు, గణపతి, నవగ్రహ, రుద్ర, చండీ హోమాలను వేదపండితులు వేదమంత్రాలతో వేదోక్తంగా నిర్వహించారు. కూష్మాండ బలి ఇచ్చి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.

**అశ్వ వాహనం పై అమ్మవారి గ్రామోత్సవం :** దసరా నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం సాయంకాలం శ్రీ కామేశ్వరీ అమ్మవారు కాత్యాయినీ దుర్గ అవతారంలో అశ్వ వాహనం పై మహానంది మాఢవీధులలో విహరించారు. ముందుగా అమ్మవారికి సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. అనంతరం పల్లకి వద్ద ప్రత్యేక పూజలు, హారతులు ఇచ్చి నారికేళ కూష్మాండ బలి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. అమ్మవారి పల్లకి ఆలయ మాఢవీధుల్లో వేలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవంగా సాగింది. చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేస్తూ అలరించారు. చైర్మెన్ కొమ్మ మహేశ్వర్‌రెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, ధర్మకర్తలు గంగిశెట్టి మల్లికార్జునరావు, సంపూర్ణమ్మ, ఆలయ పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణం, పాల్గొన్నారు.



సహస్ర దీపాలంకరణ సేవలో మీనాక్షి అమ్మవారు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** చదువుల లో..పాండిత్యంలో..పండితుడు.. విద్యావంతులు కావాలంటే ఆ చదువుల తల్లి బ్రహ్మప త్ని శ్రీసరస్వతీ మాత అనుగ్రహం తప్పనిసరిగా ఉండాల్సిందే.. చిన్నప్పుడు ఏదైనా అమ్మ వారి ఆలయానికి వెళ్లి పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు. శుక్రవారం షష్టితో కూడుకుని మూలనక్షత్రం రావడంతో ఆ చదువుల తల్లి సరస్వతీ మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో తమ పిల్లలకు అమ్మ వారి ఎదుట విద్యాభ్యాసం చేయించారు. ఆమె అనుగ్రహం ఉంటే చదువులో ముందుంటారని కొందరు మూలనత్రం రోజున అక్షరాభ్యాసం చేయిస్తారు. భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా..మనోభీష్టాలనుతీరుస్తూ పూజలందు కుంటూ వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు.శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయణం శరత్ రుతువు అశ్వీయుజ మాసం శుక్లపక్షం షష్టి పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాలు ఎంతో శోభాయామానంగా భక్తులతో అలరారుతూ విద్యుత్ బల్బులతో మరింత శోభను చేకూర్చాయి.ఆరోరోజు శుక్రవారం అమ్మవా రువివిధ అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వగా ఆయా అవతారానికి సంబంధించి ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పించారు. వేదపండితుల ఆచార్యత్వంలో ప్రతిరోజూ అమ్మవారికి అభిషేకాలు, పంచామృతాలతో అభిషేకాలు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు.ఇందులో భాగంగా పట్టణంలోని శ్రీచంద్రశేఖర కాళికాంబదేవి ఆలయంలో శ్రీ కాళికాంబ మాత శ్రీ సరస్వతీ అలంకరణలో దర్శనం ఇవ్వగా, మూలవిరాట్ శ్రీకాళికాంబ మాతను ప్రత్యేక చామంతులతో శోభాయా మానంగా అలంకరించి చేతిలో వీణానాదంతో అత్యంత అద్భుతంగా అమ్మవారిని అలంకరించారు. శ్రీబ్రహ్మనందీశ్వర స్వామిఆలయంలో శ్రీ మహాలక్ష్మి, శ్రీ కాళీమాత అలంకరణలో అమ్మవార్లు దర్శనమిచ్చారు. బాలాజీ కల్యాణ మండపంలోశ్రీశృంఖలాదేవి అమ్మవారు శ్రీ సరస్వతీ అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఆలయ శాశ్వత అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి, కశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిఖిలేశ్‌శర్మ ఆచార్యత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. సంజీవనగర్ కోదండ రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో పండితులు శ్రీకాంత్ ఆచార్యత్వంలో శ్రీకాశివిశాలాక్షి అమ్మవారు శ్రీ సరస్వతీ మాతగా దర్శనం ఇవ్వగా, రోజాకుంటలో వెలసిన శ్రీగణపతి నాగలింగేశ్వర వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు శ్రీ సరస్వతీ అలంకరణలో దర్శనం. నందమూరినగర్ కోదండ రామాలయంలో అమ్మవారు శ్రీ సరస్వతీ అలంకరణలో దర్శనమివ్వగా, ఉప్పరిపే టలో భక్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా అమ్మ వారు సరస్వతీ అలంకరణలో దర్శనమిచ్చారు. తెలుగుపేటలో వెలసిన శ్రీమద్దులేటి లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శ్రీలక్ష్మీదేవి అమ్మవారుశ్రీ స్కందమాతగా దర్శనమిచ్చారు.ప్రపంచంలో రెండో ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీజగజ్జననీ ఆలయంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తూ పూజలందుకుంటున్నారు.భక్తులు వేలాదిగా తరలివస్తూ కుంకు మార్చనలు చేశారు. పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో వెలసిన శ్రీనిమిషాంబ దేవాలయంలో అమ్మవారికి శ్రీఆర్యక్షత్రియ చిత్తారి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక అలంక రణ చేశారు. గిరినాథ్ సెంటర్‌లో ఏర్పా టు చేసిన దుర్గామాత భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆయా రూపాల్లో ఉన్నజగదాంబకుఅర్చకులు ఇష్టమైన నైవేద్యం సమర్పించగా, సంజీవనగ ర్ కోదండ రామాలయంలో శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి, శ్రీకాశీవిశాలాక్షి అమ్మవార్లకు దాతలు ప్రత్యేక వస్త్రాలను తీసుకుని వచ్చారు. ఆల యాల్లో భక్తులకు తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశారు.



శ్రీ సరస్వతిదేవి అలంకరణలో శ్రీకాళికాంబ అమ్మవారు



కోదండరామాలయంలో శ్రీ సరస్వతీ అలంకరణలో అమ్మవారు



శ్రీ స్కందమాత అలంకరణలో శ్రీలక్ష్మీదేవి అమ్మవారు



చామంతుల పూలహారాలతో సరస్వతిమాతగా దర్శనం ఇస్తున్న శ్రీకాళికాంబ మాత మూలవిరాట్

## సరస్వతీ నమస్తుభ్యం..వరదేకామరూపిణీ



శ్రీ సరస్వతి దేవి అలంకరణలో శ్రీకాశీవిశాలాక్షి అమ్మవారు





శ్రీ సరస్వతి దేవి అలంకరణలో శ్రీశృంఖలాదేవి అమ్మవారు